


## వనమహోత్సవాల్లో పాల్గొన్న జిల్లా పోలీస్ శాఖ



**నెల్లూరు క్రైం, ఆగస్టు 30, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం, క్యాంప్ ఆఫీస్, పోలీస్ అతిథి గృహం తదితరచోట్ల జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ పోలీస్ సిబ్బంది మొక్కలు నాటారు. ప్రభుత్వం యొక్క ఆశయసాధనలో భాగంగా, వనమహోత్సవం 2024 అనే కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖ పాలుపంచుకుంది. ఈ సందర్భంగా ఎస్పి కృష్ణకాంత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌ల పరిధిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించి, సుమారు 500 పైగా మొక్కలను నాటినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఎపోలీస్ స్టేషన్‌లలో ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కనీసం పది మొక్కలను నాటాలని కోరారు. భావితరాల వారికి మనం అందించే ఆస్తి ఈ గాలి, ఆహ్లాదకరమైన వాతావరణమే అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అడవులను పెంచడం వలన కరువు కాటకాలు రాకుండా ప్రపంచం మనుగడతో పాటు, ప్రకృతి వైపరీత్యాలను నుంచి కాపాడుకోగలమన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోండి



**బుచ్చి ఆగస్టు 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని చెల్లాయపాళెం గ్రామంలో శుక్రవారం విలేజ్ హెల్త్ క్లినిక్‌ను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా విలేజి హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేయడం దానిని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. డాక్టర్‌కి ప్రత్యేక వసతి ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు వందకు పైగా మందులు ప్రజలకు ఉన్నాయని ప్రజలు ఇకపై ప్రతి చిన్న విషయానికి టౌన్‌కి పరిగెత్తాల్సిన అవసరం లేదని అన్నారు. బాలింతలు, గర్భవతులు, వృద్ధులకు విలేజ్ హెల్త్ క్లినిక్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఒ పెంచలయ్య, సీనియర్‌నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు .నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండలపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా, సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్ధానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు వింజ రామానాయుడు, ఎంపిడిఒ నరసింహరావు, పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, వల్లూరు రాఘవరెడ్డి చెల్లాయపాళెం గ్రామ సర్పంచ్ రజినికాంత్ ,నాయకులు మురళీ, భరత్, తమ్మిరెడ్డి మల్లికార్జున, సుధాకర్, వెంకటేశ్వర్లు, బుచ్చి నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి, వల్లూరు శ్రీనివాసులు, దశరద్, గుత్తా శ్రీనివాసులు, బుచ్చి కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, కౌన్సిలర్ వైష్ణవి, రేబాల సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ, లఘంతోటి మస్తానయ్య, జొన్నవాడ డాక్టర్ అహ్మద్‌భాషా, డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ జమీమా ప్రత్యూషా పాల్గోన్నారు.

## పెన్షన్ల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశం



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లను తేదీ 31/08/2024 శనివారం నాడు వంద శాతలం పూర్తి చేసేందుకు అధికారులు, సచివాలయం కార్యదర్శులు కృషి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ శుక్రవారం ఆదేశించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో నిర్దేశించిన సమయానికి సచివాలయం కార్యదర్శులు పెన్షన్ల పంపిణీ ఉదయం 6.00 గంటలకు ప్రారంభించి అబ్దిదారుల గృహాల్లోనే వారికి మంజూరైన నగదును అందజేయాలని ఆదేశించారు.

## ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన వనం–మనం వనమహోత్సవం కార్యక్రమం అములలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులో శుక్రవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు మొక్కలను నాటారు. నగర వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని అధికారులు తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఈ.ఈ. చంద్రయ్య, టి.పి.ఆర్.ఒ. ప్రసాద్, ఏ.ఈ. అర్చిత, ప్రజా ప్రతినిధులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, అరవ శ్రీనివాసులు తదితరులు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి



**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు చెట్లు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టినప్పుడే రాష్ట్రం హరి తాంధ్ర ప్రదేశ్‌గా మారుతుం దని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నా రు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే అన్నారు. సరిగ్గా 30 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన క్లీన్ అండ్ గ్రీన్ పథకం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా దృష్టి పెట్టారన్నారు. చెట్లు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సమతుల్యత సాధించవచ్చని ఆచరణలో అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్రం పచ్చగా ఉండాలనే దూరదృష్టితో ఈ వనమహోత్సవం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. కర్ణాటక రాష్ట్రంలో చెట్లు పెంచడం ద్వారా హరిత విప్లవానికి నాంది పలికిన పర్యావరణ ఉద్యమకారిణి సాలు మరదా తిమ్మక్క స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఇంటికో చెట్టు పెంచే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు జీవకోటికి ప్రాణవాయువును అందిస్తాయని, వృక్ష సంపద అంతరించి పోతే పీల్చేందుకు స్వచ్ఛమైన గాలి కరువై రానున్న రోజుల్లో భూమిపై ఉన్న జీవులన్నీ అంతరించి పోయే పరిస్థితి వస్తుందన్నారు. ఎవరికి వారు తమ ఇష్టానుసారంగా చెట్లు నరికి వేస్తున్న కారణంగా పర్యావరణం దెబ్బతిని రుతువులు గతి తప్పుతున్నాయన్నారు. ఈ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇంటికో చెట్టు నాటి గ్రీన్ కోవూరులో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఇప్పటికే తాము క్లీన్ కోవూరుపై దృష్టి పెట్టామని, ప్రజలు గ్రీన్ కోవూరును తీర్చిదిద్దేలా సహకరించాలన్నారు. అంతకుముందు తాలూకా కార్యాలయ ప్రాంగణం నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆమెను స్వాగతించారు. అటవీ శాఖకు సంబంధించిన రేంజ్ ఆఫీసర్ రామకృష్ణ, ఇంద్రసేనారెడ్డిలు ఆమెను పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, కోవూరు ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ నిర్మలానంద బాబా, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ కోవూరు సర్పంచ్ వై. విజయ, వేగూరు సర్పంచ్ అమరావతి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, జిల్లా టీడీపీ కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణచైతన్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బల రవి, ఎం. సుధాకర్, వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, మున్వర్ బాషా, అల్తాఫ్, బీజేపీ నాయకులు రాఘవేంద్రరావు, సుబ్బారావు, చక్రవర్తి, తదితరులు ఉన్నారు. అంతకుముందు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు.

## పెండింగ్ బిల్లులపై సమీక్ష



**నెల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త–** వైద్యం విజయవాడ పంచాయతీ రాజ్ అతిథి గృహంలో నీరు– చెట్టు పథకం కింద జరిగిన పనులు, పెండింగ్ బిల్లులు చెల్లింపులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పాల్గొన్నారు. నీరు– చెట్టు బిల్లుల చెల్లింపులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# వర్చువల్‌గా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం






**నెల్లూరు అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త** జిల్లాలోని తీరప్రాంత మత్స్యకారుల చిరకాల కోరికను నెరవేరుస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వర్చువల్ విధానంలో మహారాష్ట్రలోని పాల్ఘర్ నుండి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కావలి శాసన సభ్యులు డివి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్ కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 288.8 కోట్ల వ్యయంతో 76.89 ఎకరాల్లో నిర్మించిన ఫిషింగ్ హార్బర్‌ను భారత ప్రధాని జాతికి అంకితం చేశారన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పిఎంఎంఎస్‌వై) ద్వారా స్థానికంగా ఉన్న మత్స్యకారులు జాయిన్ లయబిలిటీ గ్రూప్‌గా ఏర్పడితే, కేవలం 10 శాతం లబ్ధిదారులు భరించేలా మిగిలిన మొత్తం బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ఏర్పాటు చేసామని, ఇందులో 40 శాతం సబ్సీడీ ఉంటుందన్నారు. దీని ద్వారా మేకనైజ్డ్ బోట్లు కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని తీర ప్రాంతంలో ఉన్న తొమ్మిది మండలాల మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 36 మంది మత్స్యకారులు మాత్రమే తమ ఆసక్తిని వ్యక్తం చేశారన్నారు. గతంలో అనుభవం లేకపోవడంతో మత్స్యకారులు భయపడుతున్నారని, వారు అపోహలు వీడి ముందుకు వస్తే అందరికీ అం దించడానికి సాధ్యమవుతుందన్నారు. అదే విధంగా బయటివారు ఫిషింగ్ చేయకుండా స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులతోనే ఫిషింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కావలి శాసన సభ్యులు డివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలు గులు నింపుతూ, నూతన శకానికి నాంది పలికిన ప్రధానమంత్రి, ముఖ్య మంత్రులకు కావలి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాల న్నారు. మత్స్యకారులు వేటకు సుదూర ప్రాంతాలకు పోనవసరం లేకుండా వలసలు నివారిస్తూ, స్థానికంగానే చేపల వేట సాగించేందుకు ఇన్నాళ్లుగా పడుతున్న ఇబ్బందులు నేటితో ముగిశాయన్నారు. కావలి నియోజకవర్గానికి మణిహారం లాంటి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ హార్బర్ నిర్మాణం ద్వారా సంవత్సరానికి 40 వేల టన్నుల మత్స్య సంపదను వెలికి తీయవచ్చునన్నారు. హార్బర్ ఆధారిత పరిశ్రమలు త్వరలోనే వస్తాయన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత్వంతో రామాయపట్నం పోర్టు నిర్మాణం, ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణంతో కావలి నియోజకవర్గం త్వరలోనే పారిశ్రామిక వాడగా అవతరిస్తుందన్నారు. ఈ సందర్భంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వర రావు, జువ్వలదదిన్నె సర్పంచ్ అంకమ్మ, బోగోలు జడ్పిటిసి సులోచనమ్మ, వందలాది మత్స్యకారులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అద్దెషాపుల నిర్వహణ పై త్వరలో ఉత్తమ విధానం అమలు



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 30, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని మున్సిపల్ అద్దె షాపులను ప్రస్తుత నిర్వాహకులే కొనసాగించుకునేలా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్ళి, అతి త్వరలో ఉత్తమ విధానాన్ని అములుచేసేలా నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల రెవెన్యూ అధికారుల తనిఖీల్లో బినామీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి మూసివేసిన షాపుల నిర్వాహకులతో మంత్రి మాట్లాడారు. తామంతా గత కొన్నేళ్లుగా మున్సిపల్ షాపులను నిర్వహించుకుంటూ క్రమంతప్పకుండా అద్దెలు చెల్లిస్తున్నామని, ఇప్పుడు షాపులను బహిరంగ వేలం ద్వారా కేటాయిస్తే తామంతా నష్టపోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిన్‌స్ట్రేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి నూతన విధానాలు రూపొందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. 15 రోజుల గడువు లోపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో వివరాలను సేకరించి నివేదికలను సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో రెవెన్యూ చట్టాలను కూలంకషంగా పరిశీలించి ఉత్తమమైన విధానాన్ని రూపొందించాలని సూచించారు. నూతన విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో లమలు చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని షాపుల నిర్వాహకులను మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మూసివేసిన షాపుల న్విహకులను మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మూసివేసిన షాపుల న్విహకులకు వారి షాపులకు సంబంధించి జప్తు చేసిన తాళాలను మంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు అందజేశారు. అనంతరం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సమీక్షలు జరిపి వివిధ సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ సంపత్ కుమార్, సిటీ ప్లానర్ దేవి కుమారీ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి



**నెల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త– వైద్యం** ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆంధ్ర రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా రూరల్ నియోజకవర్గ పరిధిలో కొత్తూరులో నగరవనంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అట్టహాసంగా వనహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వన మహోత్సవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హాజరయ్యారు. భారీగా హాజరైన విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి వనమహోత్సవంలో భాగంగా నగరవనంలో భూమి పూజ చేసి మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మొక్కలు నాటారు. అనంతరం నగరవనం ఆర్ట్ గ్యాలరీని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి తలకించారు. నగరవనం అంతా కలియతిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు. నగర వనానికి విచ్చేసిన పిల్లలతో, విద్యార్థులతో మంత్రి నారాయణ కాసేప సరదాగా గడిపారు. పిల్లలతో కలిసి మంత్రి ఆటలాడారు. విద్యార్థులతో కలిసి మంత్రి నారాయణ భుజించారు. మంత్రి తమతో సరదాగా ఉండటంతో అక్కడికి విచ్చేసిన విద్యార్థులు ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. మంత్రి నారాయణతో కలిసి సెల్ఫీలు దిగేందుకు పిల్లలు, పెద్దలు పోటీ పడ్డారు. విద్యార్థుల కోరిక మేరకు మంత్రి నారాయణ వారందరికి ఇచ్చిన టోఫీలపై ఆటోగ్రాఫ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ 2014 నుంచి 2019 సమయంలో నగర వనాన్ని తెలుగుదేశం ప్రభుత్వంలోనే ప్రారంభించామన్నారు. మనిషి బతకాలంటే నీరు, చెట్లు ఎంతో అవసరమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు చెట్ల పాత్ర చాలా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇండియాలో 21.7 శాతం, ఆంధ్రాలో 23 శాతం, నెల్లూరులో 25శాతం గ్రీనరీ ఉందన్నారు. నెల్లూరు జిల్లాలో గ్రీనరిని పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. దాని ద్వారా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఉన్న ఆరు నగర వనాల డవలప్‌మెంట్‌కు కలెక్టర్‌తో రివ్యూ చేపట్టనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధానిలో ఆరు పబ్లిక్ పార్కులు ఉన్నాయని, వాటి డవలప్‌మెంట్‌కు కూడా వేగవంతంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. నెల్లూరులో ఉండే నగర వనాలు రాష్ట్రంలో నెంబర్ వన్‌గా ఉండేలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తామని మంత్రి నారాయణ తెలియజేశారు. అనంతరం నారాయణ వనమహోత్సవం కార్యక్రమంలో అధికారులు, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో మంత్రిగా నారాయణ పార్కులు అభివృద్ధి చేశారని కొనియాడారు. కాలుష్యం వలన ప్రపంచం నాశనం అవుతుందని, చెట్లు నరికివేత వినాసానికి మానవాళి కారణమన్నారు. ప్రజలు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన మీద ఉందని తెలిపారు. లేఅవుట్ల పేరుతో చెట్లు విచ్చలవిడిగా నరికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేఅవుట్లు వేస్తే పది పర్సెంట్ చెట్లు నా కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, డీఎఫ్‌వో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనుగడకు చెట్లు ఎంతో అవసరం

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి !!

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**కావలి, ఆగస్టు 30 ప్రభాతవార్త** మానవాళి మనుగడకు చెట్లు ఎంతో అవసరమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని విక్రమ సింహపురి యూనివర్శిటీ పిజి సెంటర్ ఆవరణలో శుక్రవారం అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మొక్కలు నాటి చెట్టుగా పెంచి సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. చెట్ల నుండి వెలువడే ఆక్సిజన్‌ను మనం తీసుకుంటున్నామన్నారు. భారీగా ఆక్సిజన్ అందించే రావి, మారేడు, నేరేడు, వేప, మర్రి వంటి మొక్కలను పెద్దఎత్తున నాటాలని ఆయన పిలుపునిచ్చారు. చెట్లు దేవునికి ప్రతిరూపాలుగా భావిస్తూ మన పూర్వికులు సంరక్షించే వారన్నారు. వాతావరణం పూర్తిగా కలుషితమైందన్నారు. ఇటువంటి తరుణంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లుగా పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ ఎన్నికలలో తనకు ప్రజలు ఇచ్చిన మెజార్టీకి సరిపడా 30 వేల 948 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడతానన్నారు. రానున్న వర్షాకాలంలో ఈ మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. ఇదే కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తాను ఈ కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం తనకెంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తన జన్మధన్యమైందన్నారు. కావలికి ప్రత్యేక గుర్తింపు తెస్తూ నియోజకవర్గ అభి వృద్ధికి పెద్దపీట వేస్తానన్నా రు. ఈ కార్యక్రమంలో కా వలి సబ్ డివిజనల్ అటవీ శాఖ అధికారి టి.ఎల్.రాజశేఖర్‌బాబు, కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్, కావలి డిఎస్పీ వెంకట రమణ, విక్రమ సింహపురి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయంభాస్కరరావు, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, జనసేన సీనియర్ నేత యం.వి. సిద్దు, రోటరీ క్లబ్ అధ్యక్షులు స్వర్ణలత, కార్యదర్శి సలీంబేగ్, నల్లూరు రవికుమార్, బచ్చు వీరాస్వామి, వేలూరు జయచంద్రనాయుడు, నేరెళ్ల శివప్రసాద్, గోపికృష్ణ, పిజి సెంటర్ ప్రిన్సిపాల్ వీరారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.శ్రీనివాస్, యం.సుశీల, అటవీ సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు పింఛన్ల పంపిణీ

### జిల్లాలో 3 లక్షల 10 వేల 700 పెన్షనర్లకు రూ. 131,45,77,500 నగదు పంపిణీ

**నెల్లూరు అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త** సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల 1వ తేదిన పేదల సేవలో కార్యక్రమం కింద పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈ నెల 31వ తేదీనే (శనివారం) పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. సెప్టెంబర్ 1వ తేది ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదిన అందకపోతే సెప్టెంబర్ 2వ తేదిన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లాలో 3 లక్షల 10 వేల 700 పెన్షనర్లకు రూ. 131,45,77,500 రూపాయిలు పెన్షన్ అందజేయనున్నామని కలెక్టర్ తెలిపారు. 99 శాతం మందికి శనివారమే అందజేయడం జరుగుతుందన్నారు. అధికారులు ఉదయం 6 గంటలకే పెన్షనర్ల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు ఇస్తారని, అందువల్ల పెన్షనర్లు తమ ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. శనివారం తతీసుకోకుండా ఎవరైనా మిగిలిపోతే వారికి 2వ తేది సోమవారం అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించిన అధికారులందరికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.



## మొక్కలు నాటండి, భావితాలకు మేలు చేయండి



కలువాయి ఆగష్టు 30 ప్రభాతవార్త ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని కాపాడాలని, భావితరలకు మేలు చేయాలని రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ విజయకృష్ణా తెలిపారు. శుక్రవారం కలువాయి పోలీస్‌స్టేషన్ నందు సిఐ విజయకృష్ణా,ఎస్ఐ అయ్యప్ప సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. అటవీ శాఖ అధికారుల నుండి మొక్కలను సేకరించి విరవిగా ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వాయి కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు.

**ఎస్ఐ అయ్యప్ప సేవలు బేష్** కలువాయి పోలీస్‌స్టేషన్ సబ్ ఇనస్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తు సాధరణ బదలీలో భాగంగా నెల్లూరు దర్గామిట్ట పోలీస్‌స్టేషన్‌కు బదలీ అయిన ఎస్ఐ అయ్యప్పకు సిబ్బంది శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విజయకృష్ణా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. కలువాయి పోలీస్‌స్టేషన్ నందు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా కృషి చేసినందుకు, అదే విధంగా కలువాయి మండల పరిధిలో పోలీస్ సేవలను ఆయన అభినందిస్తు ఈ సందర్భంగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గోన్నారు.

## రాపూరు సిఐని కలిసిన జనసేన నాయకులు



కలువాయి ఆగష్టు 30 ప్రభాతవార్త రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ విజయకృష్ణను కలువాయి పోలీస్‌స్టేషన్ నందు శుక్రవారం జనసేన పార్టీనాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శాలువాకప్పి సత్కరించారు. మండలంలో శాంతి భద్రతల విషయంపై ఆయనకు వివరించారు. సెప్టెంబర్ 2 న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా చేపట్టబోయే అనేక సేవా కార్యక్రమాలకు ఈ సందర్భంగా ఆయనను ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మనోహార్, పార్టీ మండల నాయకులు పువ్వాడి నరేష్, పార్టీ వీరమహిళ తోకల ప్రవల్లిక, తదితరులు పాల్గోన్నారు.

## సెప్టెంబర్ 4 న క్యాన్సర్ గుర్తించే వాహనం రాక :ఎమ్మెల్యే



**బుచ్చి ఆగష్టు 30 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గంలో ప్రజలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించేందుకు విపిఆర్ ట్రస్టు ద్వారా సెప్టెంబర్ నెలలో నియోజకవర్గం మొత్తం స్కీనింగ్ టెస్ట్ చేసే మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. చెల్లాయపాళెం గ్రామంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతు సిమ్స్ హస్పటల్‌కి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ మొబైల్ వాహనాన్ని అందజేయడం జరిగిందని చెప్పారు. అవాహనాన్ని నెలరోజులు నియోజకర్గంలో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి అడ్వాన్స్ స్టేజిలోనే వారికి వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలన్నది తన ద్యేయమని తెలిపారు. సెప్టెంబర్ 4 వ తేది ఈ వాహనాన్ని నియోజకర్గంలోనికి తీసుకొని వస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళలకు చాలా కీలకమని ఆమె వివరించారు. పురుషులు కూడా కొన్ని పరీక్షలు చేయించుకోవచ్చునని తెలిపారు. ప్రజలందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ పెంచలయ్య, సీనియర్‌నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు .నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండలపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా, సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు వింజ రామానాయుడు ,ఎంపిడిఒ నరసింహరావు, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు ,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, వల్లూరు రాఘవరెడ్డి చెల్లాయపాళెం గ్రామ సర్పంచ్ రజినికాంత్ ,నాయకులు మురళీ, భరత్, తమ్మిరెడ్డి మల్లికార్జున, సుధాకర్, వెంకటేశ్వర్లు, బుచ్చి నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి, వల్లూరు శ్రీనివాసులు, దశరద్, గుత్తా శ్రీనివాసులు, బుచ్చి కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, కౌన్సిలర్ వైష్ణవి, రేబాల సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ, లఘంతోటి మస్తానయ్య, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, జొన్నవాడ డాక్టర్ అహ్మద్‌భాషా, డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ జమీమా ప్రత్యూషా తదితరులు పాల్గోన్నారు.

## సభ్యత్వ కార్యక్రమాని విజయవంతం చేయాలి



**వెంకటాచలం ఆగష్టు 30 ప్రభాతవార్త** భారతీయ సభ్యత్వ కార్యక్రమాని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎగ్జిక్యూటి మెంబర్ కండ్రిగా ఉమా సూచించా రు .వెంకటాచలంలో భాజపా కార్యక్రములో మండల అధ్యక్షులు కుంచె శ్రీని వాసులు యాదవ్ ఆద్వర్యంలో సభ్యత్వ కార్యక్రముపై సమీక్ష సమావేశము నిర్వహించారు.అమె మాట్లడుతూ అందరు కలిసి కట్టుగా సభ్యత్వ కార్యక్రమాని విజచవంతం చేసి మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.గ్రామ స్దాయి నుంచి పార్టీ బలోపేతం చేయలన్నారు.కష్టపడి పార్టీ అభివృద్ధి కార్యక్రములు ప్రజలు వద్దకు తీసుకోని వెళ్లీ అందరు చేరే విదంగా కృషి చేయాలని సూచించారు.ఈకార్యక్రములో ఈకార్యక్రములో జిల్లా కార్యదర్శి అల్లూరు ప్రసాద్‌నాయడు.హసనపురం శ్రీనివాసులు,గొత్తల నరేష్ కరీముల్లా,దయాకర్ హరి తదితరులు పాల్గోన్నారు.

## పర్యావరణ పరి రక్షణకు అందరు భాగ స్వామ్యులు కావాలి



వెంకటాచలం ఆగష్టు 30 ప్రభాతవార్త పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగ స్వామ్యులు కావాలని వెంకటాచలం జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ వర ప్రసాద్ పిలుపు నిచ్చారు.మండల పరిదిలో ని కనుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రము,సామజిక వన విభాగం, సెక్షన్ ఆపీసర్ డి సుకన్య ఆద్వర్యంలో నిర్వహించారు,అనంతరం అయన మాట్లడుతూ మొక్కలు మానవ జీవితానికి ఎంతో చేస్తాయని పేర్కోన్నారు.మొక్కలు నాటడంతోపాటు వాటిని పెంచి పోషించాలన్నారు.విద్యార్ది దశ నుంచి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే తిరిగి మనకు ప్రాణవాయవును పండ్లు,కలప,వంటి అనేక విదాలుగా సహయపడు తాయన్నారు.పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి విద్యార్దులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రములో పాఠశాల ప్రదానోపాధ్యాయులు వి,మురళీమోహన్,స్కూల్ కమిటి చెర్మన్ షేక్ మస్తాన్‌బి,పెంచలయ్య,టిడిపి నాయకులు దనుంజయనాయుడు,శ్రీనివాసులు,బద్రినాద్,గంగాదర్,తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య సంఘంచే నందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు



**పొదలకూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త** పొదలకూరులో ఆర్యవైశ్య సంఘంచే నందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పొదలకూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పొదలకూరు తెలుగుదేశం టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొద్దులూరి మల్లికార్జున్ నాఉడు, తిరుపతి పార్లమెంటు రైతు సంఘ నాయకులు కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, పొదలకూరు టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుజ్జుం మీరా మధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఐ



**వింజమూరు, ఆగస్ట్30ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను వింజమూరు ఎస్ఐ కె.వీరప్రతాప్ శుక్రవారం కలిశారు. ముందుగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలన్నారు.

## వింజేటమ్మ ఆలయంలో శ్రావణమాస పూజలు



**వింజమూరు, ఆగస్ట్30ప్రభాతవార్త:** వింజమూరుకు నైరుతీ దిక్కున కొండపై వెలసియున్న శ్రీవింజేటమ్మ ఆలయంలో శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని మూలవిరాట్ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. సుగంధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్దఎత్తున ఆలయాన్ని సందర్శించి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎస్ఐని సన్మానించిన టిడిపి నాయకులు



**వింజమూరు, ఆగస్ట్30ప్రభాతవార్త:** వింజమూరు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె.వీరప్రతాప్‌ను వింజమూరు మండల టిడిపి నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి , శాలువాలతో , పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మండలంలో జరుగుతున్న చోరీలను అరికట్టాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు , సీనియర్ నాయకులు గాలి రామ్మోహన్‌నాయుడు, మంచాల శ్రీనివాసులునాయుడు, దాట్ల కృష్ణారెడ్డి, నీలం పెరుమాళ్ళు, ఎరుకలనాయుడు, శ్రీనివాసులు, ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ ధ్యేయం



**కందుకూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు పెన్షన్ మొత్తాన్ని సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం వచ్చినందున ఆగష్టు 31న శనివారం ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషించదగ్గ పరిణామమని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజాపరిపాలన కొనసాగిస్తుందని చెప్పడానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకోవడమే చక్కటి ఉదాహరణ అని మోషే మీడియాకు తెలియజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 2019-2024 మధ్య కాలంలో ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏనాడు ప్రజా పరిపాలన కొనసాగించలేదని, ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేద ప్రజల రక్తాన్ని జలగలాగా పీల్చుకుని తాగారని మోషే ఘాటుగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన చేయడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి అర్హత లేదని భావించి 2024 మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తీర్పునిచ్చిన విషయాన్ని మోషే గుర్తు చేశారు. పెన్షన్ దారులు ఏ ఒక్కరి మీద ఆధారపడి బతకకుండా ఉండాలనే దృఢసంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచడమే కాకుండా ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి దగ్గరకే వచ్చి ప్రభుత్వ అధికారులు పెన్షన్ ఇస్తారని ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేస్తున్నారని పెన్షన్ దారుల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మోషే కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు సోమిరెడ్డిచే రెండు వంతెనలకు శంకుస్థాపనలు



**మనుబోలు, ఆగష్టు 30, ప్రభాతవార్త** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శనివారం ఉదయం మనుబోలు మండలంలో పర్యటిస్తున్నారు. మండలంలోని యాచవరం, కట్టవపల్లి గ్రామాల్లో రెండు చోట్ల వంతెనలు నిర్మించేందుకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు మండలంలోని పార్టీ శ్రేణులకు, అధికారులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయం నుంచి సమాచారం ఇచ్చారు.

## ఎస్సైను కలిసిన దేశం యువనేతలు



మనుబోలు, ఆగష్టు 30, ప్రభాతవార్త మనుబోలు పోలీసు స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం ఎస్సై రాకేష్‌ను కాగితాలపూరు తెలుగుదేశం పార్టీ నాయకులు గోను సుబ్బయ్య, గోను దశయ్య ఆధ్వర్యంలో ఎస్సైను కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి పరిచయం చేసుకున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొత్త ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగితాలపూరు యూత్ డి.చంద్రశేఖర్, ఎన్.మహేష్, ఏ.అశోక్, ఎస్.వంశీ, ఎన్.మోహన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌లో క్లీన్‌అండ్ గ్రీన్

మనుబోలు, ఆగష్టు 30, ప్రభాతవార్త స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఉదయం ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఎస్సై రాకేష్ పర్యవేక్షణలో పోలీసు స్టేషన్ పరిసరాల్లో సిబ్బంది క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. పోలీసు స్టేషన్ ఆవరణలో, పోలీసు స్టేషన్ కోటర్స్ వద్ద ఉన్న చెత్తను శుభ్రం చేశారు. ఎస్పీ కృష్ణకాంత్ మొన్న స్టేషన్‌ను తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన పోలీసు స్టేషన్ పరిశీలించినప్పుడు సీఐ రాంబాబులకు పోలీసు స్టేషన్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సలహా ఇచ్చారు. ఈ ప్రయత్నంలో ఎస్పీ కృష్ణకాంత్ అన్ని పోలీసు స్టేషన్లలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రయత్నంలో మనుబోలులో సిబ్బంది ఉదయాన్నే ఎన్‌సీసీ విద్యార్థులను మరిపిస్తూ పోలీసు స్టేషన్ పరిసరాలనంతా శుభ్రం చేయడం విశేషం.

## మనసున్న మనిషి బాలకృష్ణ



నెల్లూరు, ఆగష్టు30, ప్రభాతవార్త- వైద్యం మంచి మనసున్న మనిషి బాలకృష్ణ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పురపాలక పట్టణా బివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కొనియాడారు. శుక్రవారం చలన చిత్రరంగంలో నందమూరి బాలకృష్ణ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నగరంలో నర్తకీ సెంటర్‌లో భారీ కార్య క్రమాన్ని బాలకృష్ణ సేవ సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారా యణ హాజరయ్యారు. భారీ జనసందోహం నడుమ కోలాహలంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ కేక్‌ను మంత్రి నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ చలనచిత్ర రంగంలో బాలకృష్ణ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు నర్తకీ సెంటర్‌లో భారీ కార్యక్రమాన్ని నిర్వహించిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మంత్రి నారాయణ అభినందించారు. తెలుగు ప్రజల మనస్సుల్లో నిలిచిపోయిన వ్యక్తి బాలకృష్ణ అని కొనియాడారు. నందమూరి తారక రామారావు తర్వాత అంతటి ఘన కీర్తిని బాలకృష్ణ గడించారని అన్నారు. సుదీర్ఘ సినీ ప్రస్తావనంలో బాలయ్య ఎన్నో పాత్రలు పోషించి ప్రేక్షకులను, అభిమానులను అలరించారని అభినందించారు. అదే విధంగా బాలకృష్ణ తన తల్లి పేరు మీద క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు విస్తృతంగా వైద్య సేవలను అందిస్తున్నారని కొనియాడారు. అటు సినీ రంగంలో ఇటు రాజకీయ రంగంలో గుర్తుండిపోయే వ్యక్తి బాలకృష్ణ అని అన్నారు. ఉన్నది ఉన్నట్లు మాట్లాడే ముక్కుసూటి మనస్తత్వం కలిగిన బాలయ్యబాబు మరింత ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి




**కందుకూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త** నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ జనరల్ బాడీ సమావేశం స్థానిక కోటారెడ్డి భవన్లో శుక్రవారం ఎం.లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ పార్టీ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని ప్రతి కార్యకర్త నడుం బిగించి కార్యక్రమం జయప్రదానికి కృషి చేయాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి 6వ తేదీ లోపు సమస్యల పైన నిరసన కార్యక్రమం చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మాలకొండయ్య, సురేష్‌బాబు, రమణయ్య, ఆనంద మోహన్, హుస్సేన్, కొండయ్య, దుర్గా ప్రసాద్, కోటేశ్వరరావు, బాల బ్రహ్మచారి, నరసయ్య, మాధవ, రమణయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతం



రాపూరు, ఆగష్టు30ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలోని శ్రీమహాలక్ష్మీ దేవి సన్నిధిలో నాల్గవ శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఉదయం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి పాలు, పెరుగు, తెనే, నెయ్యి, పంచదారలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూల అలంకరణ, పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి సన్నిదిలోఅమ్మవారి సహస్రనామావళి పటిస్తూ భక్తులు సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. మద్యాహ్నం ఆలయానికివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాపూరులోని రామనాదేశ్వర స్వామి ఆలయం(శివాలయం)ప్రధానార్చకులు కారంచెటి రామనాదేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు రాము స్వామివరలక్ష్మీ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## రెండు ఇసుక లోడ్ ట్రాక్టర్లు స్వాధీనం



గుడ్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త ఎలాంటి అనుమతులు లేకుండా గుడ్లూరు పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకుని ఇసుకను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశారు. గుడ్లూరు సమీపంలో ఉన్న ఉప్పుటేరు రేవులో ఇసుకని లోడ్ చేసుకొని తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో స్థానిక శివాలయం దగ్గర మాటు వేసి పోలీసులు కావలికి తరలించేందుకు ప్రయత్నం చేస్తున్న ఇసుక లోడ్ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయానికి గడపలు ఏర్పాటు చేసిన దాతలు



గుడ్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త కందుకూరుకు చెందిన కంద్రాతి గోపాలరావు, కమలమ్మల కుమారుడు కంద్రాతి వెంకట సుబ్బారావు(రామబంటు), కోడలు ఓరుగంటి వెంకట శైలజ, మనువళ్ళు వెంకట నాగార్జున అనుదీప్, వెంకట సాయితేజ అనురూప్, సూర్యగోత్రం వారితో పాటు దాసరి వెంకటేశ్వర్లు, పుష్పలీల వారి కుటుంబ సభ్యులు చెమిడిదపాడు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి ఆలయంకు గడపలు సమర్పించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం రోజున గడపలను గర్భాలయానికి అంతరాయంకు అమర్చారు. గురుస్వామి హనుమత్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాతలు, హనుమాన్ భక్తులు అందరూ పాల్గొన్నారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను అల్పాహారం ట్రస్టు అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావు, గాయత్రి దంపతులు వితరణ చేశారు.

## ఎయిడ్స్, క్షయ వంటి వ్యాధులు పట్ల అవగాహన కార్యక్రమం



గుడ్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త మండలంలోని చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో క్షయ సుఖ వ్యాధు లు డ్రగ్స్ మొదలుకు వాటి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీని వాసరావు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని అన్నారు. లింక్ వర్కర్ వీర మల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్ఐవీ వైరస్ ఒకరి నుంచి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు. హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ప్రతి నెల ఉచితంగా మందులను అందచేస్తుందన్నారు. ఏఎన్ఎం అనురాధ, కే.విజయ కుమారి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణ స్వయం కృషి పాఠశాలలో పొడపాటి చక్రి జన్మదిన వేడుకలు



**కందుకూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త** పట్టణంలో కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయం కృషి మానసిక వికలాంగుల పాఠశాల నందు శుక్రవారం జై భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పొడపాటి చక్రి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ఒక రోజు మొత్తం భోజనం ఏర్పాటు చేశారు. ఇలా పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందకరమని మరియు ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ముఖ్యమైన సందర్భాలకు సేవా కార్యక్రమాలు చేయాల్సిందిగా చక్రి కోరారు.

## మొక్కల్ని నాటుదాం.. పర్యావరణానికి ఊపిరి పోద్దాం

### టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి సాంబయ్య



లింగసముద్రం(కందుకూరు), ఆగష్టు 30, ప్రభాతవార్త మొక్కల్ని నాటి పర్యావరణానికి ఊపిరి పోసి కాలుష్యాన్ని తరిమికొట్టి మనమందరం ఆరోగ్యంగా జీవిద్దామని టీడీపీ సీనియర్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య పేర్కొన్నారు. మండలంలోని పెద్దపవని ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఆయన శుక్రవారం ఉద యం మనం- వనం కార్యక్రమంలో భా గంగా మొక్కలను నాటారు. రావి, వేప, నాగమల్లి, తదితర మొక్కలు నాటి మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ఏపీలో పచ్చదనం పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం మనం- వనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. వృక్ష సంపదతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. హాయినిచ్చే నీడతో పాటు, అందమైన పూలు, ఫలసాయంతో మానవ జాతి మనుగడ వృక్షాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. కాలుష్యానికి విరుగుడుతో పాటు ఆరోగ్యానికి తోడు వృక్షాలేనన్నారు. గత కొన్నేళ్లుగా చెట్లను వివిధ రకాల అవసరాల పేరుతో విచ్చలవిడిగా కొట్టేయడంతో వాయు కాలుష్యం పెరిగిందన్నారు. కాలుష్య రక్కసి కారణంగా అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని అన్నారు. కాలుష్య నివారణకు కూటమి ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోట స్నేహలత, షేక్ రఫీ, షేక్ కరిముల్లా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు పోలీసు స్టేషన్‌లో క్లీన్ అండ్ గ్రీన్



ఉలవపాడు, ఆగష్టు 30, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉలవపాడు పోలీసు స్టేషన్‌లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఉలవపాడు ఎస్సై అంకమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణాన్ని ఊడ్చి శుభ్రపరిచి మొక్కలు నాటారు. అనంతరం ఎస్సై అంకమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు ఇసక ట్రాక్టర్లు పట్టివేత



లింగసముద్రం(కందుకూరు), ఆగష్టు 30, ప్రభాతవార్త శుక్రవారం సాయంత్రం 5గంటల సమయంలో లింగసముద్రం పోలీసు స్టేషన్ ఎస్సై షేక్ మహమ్మద్ సుభానికి రాబడిన సమాచారం మేరకు అన్నెబోయినపల్లి మన్నేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లనుఊ ఎస్సై తన సిబ్బంది సహాయంతో వెళ్లి అన్నెబోయినపల్లి గ్రామ శివారులో అదుపులోకి తీసుకుని రెండు ట్రాక్టర్ల డ్రైవర్లపై కేసు నమోదు చేసి, రెండు ట్రాక్టర్లను లింగసముద్రం పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## బుచ్చి వాసవీ క్లబ్ సేవలు అభినందనీయమం



**బుచ్చి ఆగష్టు 30 ప్రభాతవార్త** వాసవిక్లబ్ ఇంటర్‌నేషనల్ బుచ్చిరెడ్డిపాళెం వాసవీ క్లబ్ ఆద్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ అఫిషియల్ విజిట్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో నగరపాలక పంచాయితీ లోని పారిశుధ్య కార్మికులకు గుడ్డలు పంపిణి చేశారు.అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో సిమెంట్ బెంచీలు వితరణ చేశారు. అలాగే అనాధాశ్రమంలో చిన్నారులకు బోజనం అందించారు.ఈ సందర్భంగా గవర్నర్ పేర్ల వెంకట సత్య నారాయణ మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం వాసవీక్లబ్ జిల్లాలో నెంబర్ వన్ స్దానంలో ఉందని వారి పనితీరును ప్రశంసించారు. అలాగే సినియర్ నాయకులు తిరివీధి రాధాకృష్ణయ్య మాట్లాడుతు వాసవీక్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.వాసవీక్లబ్ మరింత బలోపేతం కావాలని ఆయన సూచించారు అనంతరం కళ్యాణ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ గవర్నర్ కొంజేటి రవి,క్యాబెనెట్ సెక్రటరీ ఎ శ్రీనివాసరావు, రిజయన్ చైర్మన్ సాయిరాం, జోన్ చైర్మన్ సోల్లేటి ప్రభాకర్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ కారంశెట్టి ప్రసాద్,ప్రెసిడెంట్ గాదంశెట్టి శ్రీనయ్య, సెక్రటరీ మాలేపాటి రవికుమార్, ట్రెజరర్ బచ్చు సుబ్బారావు, ఇనుగూరు బాలయ్య, ఇమ్మడిశెట్టి గోవిందయ్య, పాబోలు సుమన్, తరుణ్, విశ్వనాద్ తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా కృష్ణ భగవానుడి గ్రామోత్సవం



**బుచ్చి ఆగష్టు 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రబోదసేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆద్వర్యంలో కృష్ణాష్టమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారిని పరిమళ పుష్పాలతో అలంకరించారు. శ్రీకృష్ణభగవానుడ్ని భక్తులు గ్రామోత్సవంలో దర్శించుకొని పరవశించారు. భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి గ్రామోత్సవంతో పాటు భగవద్గీత శ్లోకాలు పారాయణం, చిన్న పిల్లల కోలాటాలు, ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## కాంట్రాక్టర్ శేషయ్యను, ఏఇ శ్రీనివాసులరెడ్డి సన్మానించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చి ఆగష్టు 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని చెల్లాయపాళెం గ్రామంలో విలేజి హెల్త్ క్లీనిక్ భవన కాంట్రాక్టర్ శేషయ్యను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శాలువా కప్పి సత్కరించారు. విలేజి హెల్త్ క్లీనిక్ భవనాన్ని భాగా నిర్మాణం చేశారంటు ఆయనను మెచ్చుకున్నారు. అలాగే పంచాయితీరాజ్ ఏ.ఇ శ్రీనివాసులురెడ్డిని కూడా ఆమె అభినందించారు.

## బుచ్చిలో వనం, మనం మహోత్సవం



**బుచ్చి ఆగష్టు 30 ప్రభాతవార్త** బుచ్చి నగర పంచాయితీ పరిధిలోని పలు వార్డులలో,లేఔట్‌లలో హరితాంధ్రప్రదేశ్‌లో భాగంగా నగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో సిబ్బంది వనం ,మనం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెన్నూరురోడ్డులో టిడిపి నాయకులు ఎం.వి శేషయ్య ,దుగ్గిశెట్టి హరినాద్ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు పచ్చని చెట్టు తోడుంటే ఆనందానికి చిరునామా దొరికినట్టేనని అన్నారు. రోజుకురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలన్నా ,భూతాపం తగ్గించాలన్నా ప్రతి ఒక్కరు చెట్టు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విద్యార్దులు భాగస్వాములు కావాలని బుచ్చిరెడ్డిపాళెంను హరిత బుచ్చిరెడ్డిపాళెం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.

## దేవికను అభినందించిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** జాతీయ స్పోర్ట్స్ డే సందర్భంగా రెండవ సారి బాలికోన్నత పాఠశాలకు స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు రావడం పట్ల అందుకు కృషి చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంక టసుబ్బమ్మలను శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా అభినందిచారు. ఇదేస్పూర్తిని నిరం తరం కొనసాగిస్తూ రాష్ట్రస్థాయి అవార్డు కూడా సాధించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, తదితరులు ఉన్నారు.

## ప్రమాదాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి



**నెల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త** విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు అవగాహన కలిగి ఉండాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ అన్నారు. నగరంలోని విద్యుత్ భవన్‌లో శుక్రవారం విజయన్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వినియోగదారులు రైతులు, సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ వినియోగదారులు, రైతులు పాటించాల్సిన కొన్ని సూచనలు తెలిపారు. వినియోగదారులు వారి ఆవరణలోని అంతర్గత వైరింగ్‌కు ఉపయోగించే విద్యుత్ వైర్లు, స్వీచ్‌లు, హోల్డర్లు, ఇతర పరికరాలను ఐఎస్ఐ నాణ్యత కలిగిన వాటిని ఉపయోగించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చన్నారు. వినియోగదారులు ఇంటిలోని స్విచ్ బోర్డులను భద్రతా ప్రమాణాలు పాటిస్తూ తగినంత ఎత్తులో అమర్చుకోవాలన్నారు. వర్షం పడుతున్నప్పుడు విత్యుత్ స్తంభాలు, స్టే వైర్లను ముట్టుకోరాదన్నారు. తడి చేతులతో, తడి కాళ్ళతో ఉన్నప్పుడు స్వీచ్‌లను వేయరాదన్నారు. ఇల్లు ఇతర నిర్మాణాలు జరుగుతున్నప్పుడు దగ్గరలో విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు ఉన్నచో సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేసి విద్యుత్ సంస్థ ప్రామాణిక నిబంధనల ప్రకారం తగిన దూరం పాటించి నిర్మాణాలను చేపట్టాలన్నారు. తడి చేతులతో, తడి కాళ్ళతో ఉన్నప్పుడు స్వీచ్‌లను వేయరాదన్నారు. ఇల్లు ఇతర నిర్మాణాలు జరుగుతున్నప్పుడు దగ్గరలో విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు ఉన్నచో సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేసి విద్యుత్ సంస్థ ప్రామాణిక నిబంధనలు ప్రకారం తగిన దూరం పాటించి నిర్మాణాలను చేపట్టాలన్నారు. విద్యుత్ కి సంబందించిన సమస్యలు, పరిష్కారాల కొరకు సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందిని మాత్రమే సంప్రదించాలని, ఇతర ప్రైవేటు వ్యక్తులను సంప్రదించరాదన్నారు. కొబ్బరి, పామాయిల్ తదితర తోటలలో కొమ్మలు తొలగించేటప్పుడు విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా 1912 టోల్‌ఫ్రీ నెంబరుకు ముందుగా తెలియజేసి లైన్ క్లియరెన్స్(ఎల్‌సీ) ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో పని చేయవచ్చన్నారు. తొందరపడి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. తోటలలో కానీ, పొలాల్లో తీగలు తెగిపడితే వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా 1912కి తెలియజేయాలన్నారు. విద్యుత్ సిబ్బంది కూడా అన్ని జాగ్రత్తలు తీసుకొని ఫోల్స్ ఎక్కాలని తెలియజేశారు. సౌర విద్యుత్ వాడకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముప్తి బిజిలీ పథకాన్ని పేద, నిరుపేద మరియు మధ్య తరగతి ప్రజలకు చాలా ఉపయోగకరం అన్నారు. ఇంటిపై కప్పు పై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. వాటి ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వినియోగించుకోవడం తో పాటు మిగిలిన విద్యుత్‌ను డిస్కములకు విక్రయించుకొనేలా ఏర్పాటు చేశారు. సూర్య ఘర్ పథకంలో లబ్ది పొందాలంటే ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారుడి కనెక్షన్ నెంబరు, చరవాణి నెంబరు, ఈ మెయిల్ ఐడి నమోదు చేయాలని, నిబంధనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. తర్వాత వినియోగదారుని సర్వీస్ నెంబరు, మొబైల్ నెంబర్‌తో లాగిన్ అయి రూఫ్‌టాప్ సోలార్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఆరు నెలల విద్యుత్ బిల్లుల కాఫీలు జత చేయాలని, వ్యక్తిగత నివాస, నమూనా గృహ కామన్ సర్వీసులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని, అనుమతులు వచ్చాక డిస్కంలలోని విక్రేతల నుంచి సోలార్ ప్లాంట్ ఇన్ స్టాల్ చేసుకోవాలని, తర్వాత ప్లాంట్ వివరాలు పోర్టల్‌లో సమర్పించి నెట్ మీటరుకు దరఖాస్తు చేసుకోవాలని, అది కూడా ఇన్ స్టాల్ చేశాక డిస్కామ్ అధికారులు పరిశీలించాక పోర్టల్ నుంచి కమీషనింగ్ రిపోర్టు ఇస్తారన్నారు. వినియోగదారుని బ్యాంకు ఖాతా వివరాలు, చెక్కును పోర్టల్‌లో సబ్మిట్ చేస్తే 30 రోజుల్లో రాయితీ బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని, ఈ పథకానికి స్థలం ఎలా ఉండాలంటే కిలో వాట్ సోలార్ రూట్ టాప్ ఇంటి పై కప్పు పై ఏర్పాటు చేయడానికి 10 చదరపు మీటర్ల స్థలం ఉచాలని, మూడు నుంచి నాలుగు ప్యానెల్ ఒక మీటరు వెడల్పు, 1.6 మీటర్ల ఎత్తు కొలతలతో అమరుస్తారు. ఇందుకు గాను 50 వేల రూపాయలు నుంచి 60 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అన్నారు. రాయితీపై 30 వేలకే అందుతుందన్నారు.

## నూరుశాతం ఫలితాల సాధనే ధ్యేయంగా..



కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త : రానున్న పదవ తరగతిలో నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా ప్రతి ఉపాధ్యాయురాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన పాఠశాలలోని ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎఫ్ఏ-1 పరీక్షలను పదవ తరగతి పరీక్షల మాదిరిగా పకడ్బందీగా జరపాలన్నారు. విద్యార్థులకు పరీక్షలు అంటే భయం, బెరుకు ఉండకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలకు ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సకాలంలో సద్వినియోగం చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు అవసరమైతే గ్రామంలోని దాతల సహకారాన్ని కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. పాఠశాలకు సంబంధించి మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రతి ఉపాధ్యాయుడు తగు చొరవ తీసుకోవాలన్నారు. అంతకుముందు డీఈవోను బొకేతో స్వాగతించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని భారతి దేవి, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వైభవంగా లక్ష కుంకుమార్చన





**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో శ్రావణ మాసంలో వచ్చే ఆఖరి శుక్రవారం సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మనోహర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున వచ్చిన మహిళా భక్తులతో లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు ఆలూరు అనిల్‌కుమార్‌రెడ్డి, రుత్వికులు శేఖర్ స్వామి, భక్తులు ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి .. జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాలలో వెయ్యి మందికి పైగా బాలికలు ఉన్నారని, వారికి అవసరమైన మేరకు మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో ఆధు నీకరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ప్రహరీగోడ పలు ప్రాంతాల్లో పడిపోయి వసతి గృహ విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని, ప్రహరీగోడ నిర్మాణానికి కూడా యుద్దప్రాతిపదికన అంచనాలు తయారు చేయాలని పంచాయతీ రాజ్ ఏఈ పరమేశ్వరలింగం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్‌లకు సూచనలిచ్చారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అంతుకుముందు పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సీఈవో కన్నమనాయుడు, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ నిర్మలానంద బాబా, కోవూరు సర్పంచ్ వై. విజయ, వేగూరు సర్పంచ్ అమరావతి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ జిల్లా టీడీపీ కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బల రవి, ఎం. సుధాకర్, వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, జనసేన నాయకులు శ్రీనివాసులరెడ్డి, మున్వర్ బాషా, అల్తాఫ్, బీజేపీ నాయకులు రాఘవేంద్రరావు, సుబ్బారావు, చక్రవర్తి,,తదితరులు ఉన్నారు.

## పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్ని జయప్రదం చేయాలి



కావలి, ఆగస్టు 30 ప్రభాతవార్త రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్ని జయప్రదం చేయాలని జనసేన పార్టీ నేతలు తెలిపారు. కావలి పట్టణంలో మూడు రోజుల పాటు పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుతున్నట్లు తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు, కావలి ఏరియా వైద్యశాల అద్వయిజరీ కమిటీ సభ్యుడు పొబ్బా సాయివిఠల్, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆలా శ్రీనాథ్, వీర మహిళ లక్ష్మి కవితలు పాల్గొని మాట్లాడారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయన పుట్టిన రోజు వేడుకలు ఈ నెల 31వ తేదీ, సెప్టెంబరు 1,2 తేదీలలో కావలిలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 31వ తేది పట్టణంలోని 40 వార్డులలో జనసేన నేతలు పొబ్బా సాయివిఠల్, సమ్మన వెంకట సుబ్బయ్యల ఆధ్వర్యంలో ఆయా వార్డుల అధ్యక్షుల సమక్షంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. సెప్టెంబరు 1వ తేది వీర మహిళ లక్ష్మి కవిత ఆధ్వర్యంలో కావలి ప్రభుత్వ వైద్యశాలలో శానిటేషన్‌లో పనిచేస్తున్న మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. 2వ తేది పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజున ఒక పండుగ వాతావరణం వుంటుందన్నారు. కావలి బ్రిడ్జి సెంటర్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా రక్తదాన శిబిరం, జన్మదిన కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుంచి జనసేన పార్టీ నేతలు, వీర మహిళలు తరలివచ్చి పాల్గొంటారన్నారు. అదే రోజు పట్టణంలోని అన్న క్యాంటిన్‌లో జనసేన, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఉదయం టిఫిన్, రెండు పూటలా భోజనాన్ని పేదలకు అందజేయడం జరుగుతుందన్నారు. పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలలో అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నాయకులు రవికుమార్, నాగరాజు, శ్రావణ్, రాజేష్, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, పవన్, సమి, రమణయ్య, శ్రీనివాసులు,భాస్కరరావు,శ్రీను పాల్గొన్నారు.

## ఐ లవ్ కావలి, జాతీయ జెండాను సందర్శించిన సిపిఐ నేతలు



కావలి, ఆగస్టు 30 ప్రభాతవార్త కావలి పట్టణ ట్రంకు రోడ్డులో ఎయం బేకరి ఎదురుగా అన్న క్యాంటిన్ వద్ద ఎమ్మెల్యే దగు మాటి వెంకట కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఐ లవ్ కావలి, వంద అడుగుల జాతీయ జెండాను సిపిఐ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ఐ లవ్ కావలి ఐకాన్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రముఖుల చిత్రపటాలను, కావలి నియోజకవర్గంలో పనిచేసిన ఎమ్మెల్యేల చిత్రమాలికలను చూసి ఎమ్మెల్యే దగుమాటి పనితీరును ప్రశం సించారు.ఈ సందర్భంగా మాట్లాడారు. నెల్లూరు, విజయవాడ ప్రాంతాలకు ఎలా గుర్తింపు వుందో అదే విధంగా కావలికి ఐ లవ్ కావలి గుర్తింపును ఎమ్మెల్యే దగుమాటి తీసుకురావడం ఎంతైనా అభినందనీయమన్నారు. కావలి పట్టణానికి, నియోజకవర్గ అభివృద్ధికి మరెన్నో మంచి పనులు చేసి కావలి ప్రజల ప్రశంసలు అందుకోవాలన్నారు. ఈ ఐకాన్‌ను నిర్మించడంలో ఎమ్మెల్యే దగుమాటి ముందు చూపు ఎంతో బాగుందన్నారు. ప్రజలందరిని ఆకర్షిస్తుందన్నారు. దామా అంకయ్యతో పాటు ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దుర్గాబాబు, సిపిఐ కావలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి.బోస్, కె.నరసింహారావు, చేవూరు కొండయ్య పాల్గొన్నారు.

## ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో క్లీన్ అండ్ గ్రీన్



**ఆత్మకూరు, ఆగస్ట్30ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిధి లోని పోలీస్‌స్టేషన్‌లలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకూరు లోని పోలీస్‌స్టేషన్‌లో డియస్పీ కె.వేణుగోపాల్, సిఐ గంగాధర్‌రావ్, ఎస్ఐ ఎస్.కె.జిలానీ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్టేషన్‌లో చెత్తా, చెదారం తొలగించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## సిఎంఏ ఫలితాల్లో జాతీయస్దాయి ర్యాంకులు సాధించిన జెనెక్స్ విద్యార్దులు



**నెల్లూరు, ఆగస్టు30 ప్రభాతవార్త-విద్య** ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన సిఎంఏ ఫలితాల్లో నగరంలోని స్దానిక హరనాధపురంలోని జెనెక్స్‌విజన్ అకాడమి విద్యార్దులు జాతీయస్దాయిలో ర్యాంకులు సాధించి సత్తాచాటారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్దులకు శుక్రవారం స్దానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్దల డైరెక్టర్స్ ఎన్.వెంగళరెడ్డి, పి.కొండలరావులు విద్యార్దులకు పుష ్పగుచ్చాలు అందించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతు తమ విద్యార్దులు ఎం.తేజకృష్ణ453 మార్కులతో జాతీయస్దాయిలో 37వ ర్యాంకు సాది ంచటం గర్వకారణమన్నారు. బి.జగదీష్ 448 మార్కులతో 41 వ ర్యాంకు, 423 మార్కులతో జి.దవాకర్‌రెడ్డి, 400 మార్కులతో కే.నవతలు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. పరీక్షలకు హాజరరైన విద్యార్దుల్లో 70శాతం మంది ఉతీర్ణసాదించారన్నారు. సిఎంఏ ఇంటర్ ఫలితాల్లో ఎల్‌వి.దాక్షాయని 420 మార్కులు, కే.మునిసిదార్ద 415 మార్కులు, బి.రూప 384 మార్కులు, టి.సాహిత్య363 మార్కులు, దీపిక 323 మార్కులు, పవన్ 313 మార్కులు, సాధించి 80శాతం ఉతీర్ణత నమోదుచేశారని తెలిపారు. సిఎంఏ ఇంటర్ ఉతీర్ణులైన విద్యార్దులకు సెప్టెబరు 13 నుండి సిఎంఏ ఫైనల్ తరగతులు, రిజర్వేషన్ పరీక్ష లు నిర్వహిస్తామన్నారు. ఈ విజయం కోసం కష్ట పడిన అద్యాపకులు, విద్యార్దులు, వారి తల్లిదండ్రులకు దన్యవాదాలు తెలిపారు. డిజిఎం రఫీ, ఎజిఎంగౌరి ప్రిన్సిపాల్‌ఉయద్‌కుమార్, అద్యాపకులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పవన్ జన్మదిన వేడుకలు



నెల్లూరు,ఆగస్టు30 ప్రభాత వార్త-విద్య జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మది నోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నగరంలోని స్దానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజ రాజేశ్వరి అ మ్మవారి ఆలయంలో జిల్లా జనసేన పార్టీ ఆధ ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే 101 టెంకాయలను కొట్టి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్బంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి మేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు అధినేత జన్మదినోత్సవ వేడుకలను నేటి నుండి నాలుగురోజుల పాటూ వివిధ సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో బాగంగా తొలిరోజు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని, అలగే జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆర్గాన్ డోనేషన్ క్యాంప్, రక్తదాన శిబిరాలు, మెక్కలు నాటే కార్యక్రమం, నర్తకి సెంటర్‌లో పండుగ వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. నాయకులు, మెగా అభిమానులు, జిల్లా వాసులు అందరూ పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయ్యాలని వారు కోరారు. ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిశోర్, నాయకులు జమీర్, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, ఈగి సురేష్, గుర్రం కిషోర్‌బాబు, పెనుమల్లి రాజశేఖర్,శ్రీరాం, కృష్ణారెడ్డి, ప్రసాద్‌యాదవ్, నందిని తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో భద్రత చాలా అవసరం

### చీఫ్ ఇంజనీర్ సుధీర్ బాబు



**ముత్తుకూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త** విధి నిర్వహణలో భద్రత చాలా అవసరమని చీఫ్ ఇంజనీర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏపి స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ డ్రెస్ కోడ్‌ను మారుస్తూ డిజీఎస్పిఎస్ ఆదేశాల చేసారు. ఏపి జెన్కో నెల్లూరు నందు ఎస్పిఎఫ్ సిబ్బంది యొక్క నూతన డ్రెస్ కోడ్‌ను చీఫ్ ఇంజనీర్ సుధీర్ బాబు, ఏపి అసిస్టెంట్ కమాండెంట్ ఎంఎస్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఇ మాట్లాడుతూ ఎస్పిఎఫ్ సిబ్బందికి, యాక్సిస్ కంట్రోల్ విధులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్లాంట్ నందు ప్లాస్టిక్ నిషేదం, జెన్కో ఎంప్లాయిస్ హెల్మెట్ వాడకం గురంచి సూచనలు చేశారు. విధులలో అప్రమత్తంగా ఉంటూ జన్కో సిబ్బంది ఎవరు ప్రమాదాలకు గురికాకుండా చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ కోటి వినాయక్, ఎస్ఐలు, ఏఎస్ఐలు, ఎస్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా మహిళా సంరక్షణ కార్యదర్శుల బదిలీ



నెల్లూరు క్రైం, ఆగస్టు 30, ప్రభాతవార్త జిల్లా వ్యాప్తంగా ఉన్న వార్డు, సచివాలయ సంరక్షణ కార్యదర్శుల బదిలీ ప్రక్రియ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగింది. దివ్యాంగులు, మ్యూచువల్, స్పౌజ్, మెంటల్లీ రిటార్డెడ్ పిల్లలను కలిగి ఉన్న ఉద్యోగులు, వ్యాధులకు వైద్య కారణాలు, ఒంటరి మహిళలు, వితంతు ఉద్యోగులు, ఇతరులు కింద మాత్రమే బదిలీలకు అప్లై చేసుకున్న 165 మంది గ్రామ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులకు బదిలీల ప్రక్రియను ఎస్పి కృష్ణకాంత్ పారదర్శకంగా నిర్వహించారు. ముందుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఖాళీలను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేసిన ర్యాంకు ప్రకారం నిబంధనలు అనుసరించి బదిలీ ప్రక్రియ చేపట్టారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నియమ నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పారదర్శకతతో, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని ర్యాంక్ ఆధారంగా, నేటివిటీ పరిశీలించి మహిళా పోలీసులు కోరుకున్న సచివాలయానికే ఖాళీల ఆధారంగా స్దాన చలనం చేశారు. మహిళల భద్రత, రక్షణే ధ్యేయంగా నిబద్ధతో మహిళా సంరక్షణ కార్యదర్శులు విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పి సూచించారు. మహిళా సంరక్షణ కార్యదర్శుల బదిలీల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరగడం, ఖాళీల ఆధారంగా కోరుకున్న సచివాలయానికి పోస్టింగ్స్ ఇవ్వడంతో జిల్లా ఎస్‌పికి ఆనందంతో హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు అడిషనల్ ఎస్పి (అడ్మిన్), సిహెచ్ సౌజన్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.